# యెహెజ్కేలు 2 వ అధ్యాయము

నరపుత్రుడా, నీవు చక్కగా నిలువబడుము, నేను నీతో మాటలాడవలెను అని 2 ఆయన నాతో
మాటలాడినప్పుడు ఆత్మ నాలోనికి వచ్చి నన్ను నిలువబెట్టెను; అప్పుడు నాతో మాటలాడినవాని స్వరము వింటిని.
3 ఆయన నాతో ఇట్లనెను– నరపుత్రుడా, నామీద తిరుగుబాటు చేసిన జనులయొద్దకు ఇశ్రాయేలీయుల యొద్దకు
నిన్ను పంపుచున్నాను; వారును వారి పితరులును నేటివరకును నామీద తిరుగుబాటు చేసినవారు. 4 వారు
సిగ్గుమాలినవారును కఠినహృదయములునై యున్నారు, వారి యొద్దకు నేను నిన్ను పంపుచున్నాను, వారు తిరుగుబాటు
చేయువారు గనుక వారు వినినను వినకపోయినను తమ మధ్య ప్రవక్తయున్నాడని వారు తెలిసికొనునట్లు –ప్రభువగు
యెహోవా ఈలాగు సెలవిచ్చు చున్నాడని నీవు వారికి ప్రకటింపవలెను. 5 నరపుత్రుడా, నీవు బ్రహ్మదండి చెట్లలోను
ముండ్లతుప్పల లోను తిరుగుచున్నావు, తేళ్ల మధ్య నివసించుచున్నావు; 6 అయినను ఆ జనులకు భయపడకము,
వారి మాటలకు భయపడకుము; వారు తిరుగుబాటు చేయువారు వారికి భయపడకుము. 7 వారు తిరుగుబాటు
చేయువారు గనుక వారు వినినను వినకపోయినను నేను సెలవిచ్చినమాటను నీవు వారికి తెలియజేయుము. 8
నరపుత్రుడా, వారు తిరుగుబాటు చేసినట్లు నీవు చేయక నేను నీతో చెప్పుమాటను విని నోరుతెరచి నేనిచ్చు దాని
భుజించుము అనెను. 9 నేను చూచుచుండగా గ్రంథమును పట్టుకొనిన యొక చెయ్యి నా యొద్దకు చాపబడెను. 10
ఆయన దాని నాముందర విప్పగా అది లోపటను వెలుపటను వ్రాయబడినదై యుండెను; మహావిలాపమును
మనోదుఃఖమును రోదనమును అని అందులో వ్రాయబడియుండెను.

# Ezekiel 2

1 And he said unto me, Son of man, stand upon thy feet, and I will speak unto thee.

2 And the spirit entered into me when he spake unto me, and set me upon my feet, that I heard him that spake unto me.

3 And he said unto me, Son of man, I send thee to the children of Israel, to a rebellious nation that hath rebelled against me: they and their fathers have transgressed against me, even unto this very day.

4 For they are impudent children and stiffhearted. I do send thee unto them; and thou shalt say unto them, Thus saith the Lord GOD.

5 And they, whether they will hear, or whether they will forbear, (for they are a rebellious house,) yet shall know that there hath been a prophet among them.

6 And thou, son of man, be not afraid of them, neither be afraid of their words, though briers and thorns be with thee, and thou dost dwell among scorpions: be not afraid of their words, nor be dismayed at their looks, though they be a rebellious house.

[7]And thou shalt speak my words unto them, whether they will hear, or whether they will forbear: for they are most rebellious.

[8]But thou, son of man, hear what I say unto thee; Be not thou rebellious like that rebellious house: open thy mouth, and eat that I give thee.

[9]And when I looked, behold, an hand was sent unto me; and, lo, a roll of a book was therein;

[10]And he spread it before me; and it was written within and without: and there was written therein lamentations, and mourning, and woe.